శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## బృందావనంలో మహిళ మెడలో చోరీ
### 5 లక్షల విలువ చేసే సొమ్ములు అపహరణ

**కావలి, ఆగస్టు 22 ప్రభాతవార్త** కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో సోమవారం రాత్రి వేముల సులోచన మెడలో వున్న పది సవర్ల తూకం కల్గిన బంగారు నగల్ని గుర్తు తెలియని వ్యక్తి లాక్కెళ్లాడు. దాదాపు 5 లక్షల రూపాయల విలువ కల్గిన నల్లపూసల దండ, తాళిబొట్టు తాడుని అగంతకుడు టు వీలర్‌పై వచ్చి లాక్కెళ్లడంతో కాలనీ వాసులు భయకంపితులయ్యారు. వివరాలు ఇలావున్నాయి. నెల్లూరుకు చెంది న వేముల సులోచన కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో బంధువుల నివాసానికి వచ్చారు. కాలనీ ఆవరణలో వున్న శ్రీకృష్ణుడు విగ్రహాన్ని దర్శించుకొని ఆమె వెళ్తుం డగా గుర్తు తెలియని వ్యక్తి మోటార్‌బైక్ మీద వచ్చి మెడలోని సొమ్మును లాక్కెళ్లాడు. ఈ వార్త క్షణాల్లో బయటకు పొక్కడంతో కాలనీ వాసులు బెంబేలెత్తితున్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**సంగం ఆగష్టు 22 ప్రభాతవార్త** ఈనెల 30 న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంగం బ్యారేజి ప్రారబోత్సవానికి రానున్న నేపద్యంలో జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు మేకపాటి గౌతంరెడ్డి బ్యారేజి ప్రాంంబోత్సవాలను పరిశీలించారు. సంగం-కలిగిరిరోడ్డు మార్గంలో గురుకుల పాఠశాల ఎదురుగా ఉన్న ఖాళీ స్ధలం, హెలిప్యాడు కోసం ఏర్పాటు చేసిన స్ధలాన్ని పరిశీలించారు. బహిరంగ సభకోసం నిర్ధారిస్తు ఆప్రాంతం మొత్తం బారికేటింగ్, భూమి చదును, అప్రోచ్‌రోడ్లు అవన్ని ఆయన పరిశీలించారు. అప్రోచ్‌రోడ్లు, సభవేదిక హెలిపాడు ఏర్పాట్లు తక్షణమే చేపట్టాలన్నారు. ఈనెల 27న జిల్లా ఇన్‌చార్జి మంత్రి అంబరాంబాబు డిఆర్‌సి



మీటింగ్‌లో పాల్గోన్న అనంతరం సంగంకు వస్తారని ముందుగానే అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బ్యారేజిల ప్రారంబోత్స కార్యక్రమాలను ప్రత్యేక్షంగా వీక్షించేందుకు వీలుగా ఎల్‌ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిలా్ల కలెక్టర్ జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్, టిజిపి ప్రత్యేక కలెక్టర్ బాపిరెడ్డి, ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణకుమారి, జలవనరులశాఖ ఎస్‌ఇ కృష్ణమోహన్, డిఆర్‌డిఎ డ్వామా, ఏపిఎంఐసి పిడీలు సాంబశివారెడ్డి, వెంకట్రావ్, శ్రీనివాసులు, ఎన్‌ఐసిడిఒ శ్రీ సురేష్‌కుమార్, ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ మురళీకృష్ణా, డిఎస్‌పి వెంకటేశ్వరరావు, భూసర్వే రికార్డుల ఏడి హనుమాన్ ప్రసాద్ ,తహసిల్దారు జయవర్ధన్ తదితరులు పాల్గోన్నారు.

# అశ్వవాహనంపై అవధూత వెంకయ్యస్వామి





**వెంకటాచలం ఆగస్టు 22 ప్రభాతవార్త** గోలగమూడి భగవాన్ వెంకయ్య స్వామి 40వ ఆరాధాన మహోత్సవాలు భాగంగా ఐదోవ రోజు ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమైనాయి. వేకువ జామ నుంచి గోపుజతో స్వామి వారిని నిత్య పూజలు, సుప్రభాతసేవ, అబిషేకం, పూజ, హారతి, ప్రసాద వినియోగం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు వెంకయ్య స్వామిని అశ్వ శేషవాహన సేవపై ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామోత్సవమును మేళా, తాళాలు, మహిళలు కోలాటాలు నడమ ఉత్సహమును నిర్వహించారు. దారి పోడువునా మహిళలు వెంకయ్య స్వామికి కోబ్బరి కాయలు కోట్టి పూజలు నిర్వహించారు. ఉభయకర్తలుగా సిహెచ్ వేమూరి కిషోర్, అరుణలత, గుడె శ్రీధర్, అరుణమ్మ, నావూరిపల్లి వ్యవహారించారు. మద్యాహ్నాం అన్నదానం నిర్వహించారు. ఉత్సవము మందు చిన్నార్లు, మహిళలు కోళాటాలు నృత్యాలు నిర్వహించారు. గ్రామ పుర వీధులల్లో అశ్వ వాహనంపై వెంకయ్య స్వామి విహరించారు. మహిళలు కర్పూర నీరాజనాలు అందించి తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. రాత్రి సత్యహరిచంద్ర, శ్రీరామంజనేయ యద్దం, నాటకం నిర్వహించారు. రాత్రి 9 గంటలకు వెంకయ్యస్వామిని పెద శేష వాహన సేవపై భక్తులకు గ్రామంలో వైభవంగా వెంకయ్య స్వామి భక్తులకు దర్శినం విచ్చారు. రాత్రి సేవకు ఈదూరు రామమోహన్‌రెడ్డి, సుప్రియ, ఈదూరు రామ్ ప్రదీఫ్‌రెడ్డి, లక్ష్మీశర్వాణి ఉభయకర్తలుగా, వ్యవహరించారు.

**ఆరాదాన ఉత్సవాలు నేడు**

ఆరాదాన ఉత్సవాలు నేడు ఉదయం సింహవాహన సేవ, ఉబయకర్తలుగా టి. సునీల్‌రెడ్డి, భాస్కర్, శరణి, నెల్లూరు . రాత్రి గరుడ వాహన సేవకు బి,వి లక్ష్మి, హేమంత్‌రెడ్డి ఉభయకర్తలుగా వ్యవహరించునున్నారు. నిర్వహించానున్నారు.

## కలెక్టరేట్ స్పందనకు అర్జీల వెల్లువ



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 22 ప్రభాతవార్త** జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్ నేతృత్వంలో సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జరిగిన స్పందన కార్యక్రమానికి అర్జీలు వెల్లువలా వచ్చాయి. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు వ్యక్తిగత సమస్యలు పరిష్కరించాలని..సామూహిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్పందనకు వినతిపత్రాలు అందజేశారు. జేసీతో పాటు డిఆర్వో వెంకటనారాయణమ్మ, జిల్లాపరిషత్ సీఈఓ వాణి, నెల్లూరు ఆర్‌డిఓ మలోలాలు ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. కాగా ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి ఎం.ధనలక్ష్మి, సర్వే-ల్యాండ్ రికార్డ్సు ఏడి హనుమాన్‌ప్రసాద్, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరక్టర్ రమాదేవి, జిల్లా ఉపాధికల్పనాధికారి సురేష్‌కుమార్, దివ్యాంగుల సంక్షేమశాఖ ఏడి రాజకుమారి, ఐసీడీఎస్ పీడీ ఉమామహేశ్వరి, జిల్లా సహకారశాఖాధికారి తిరుపాల్‌రెడ్డి, బీసీ సంక్షేమశాఖాధికారి వెంకటయ్య, మైనారిటీ సంక్షేమశాఖాధికారి కనకదుర్గాభవాని, మెప్మా పీడీ రవీంద్ర, వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజులు పాల్గొన్నారు.

**కరుణాకర్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ వినతి** కావలి రూరల్ మండలంలో ఆత్మహత్యకు పాల్పడ్డ కరుణాకర్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ సీపీఐ జిల్లాసమితి ప్రతినిధులు దామా అంకయ్య నేతృత్వంలో స్పందనకు వినతిపత్రం అందజేశారు. కరుణాకర్ బలవన్మరణానికి కారకులైన వైసీపీ నేతలపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వపరంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.

**ధాన్యం బకాయిలు చెల్లించాలంటూ వినతి** ఐదునెలల క్రితం ప్రభుత్వానికి తోలిన ధాన్యానికి సంబందించి రావాల్సి న డబ్బులు ఇకనైనా ఇప్పించాలని కోరుతూ విడవలూరు మండలం ఊటుకూరుకు చెందిన రైతులు నమామిగంగే రాష్ట్ర ప్రముఖ్-బిజెపి నేత మిడతల రమేష్ నేతృత్వంలో స్పందనకు వినతిపత్రం అందజేశారు. రైతుభరోసాకేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించిన తమకు అందుకు సంబంధించిన డబ్బులిప్పించాలన్నారు.

## బుచ్చి గ్రంధాలయం రెండు రోజులలో ప్రారంభం



**బుచ్చి ఆగష్టు 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం గ్రంధాలయాన్ని గురువారం ప్రారంభించనున్నట్లు బుచ్చిరెడ్డిపాళెం నగర చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ తెలిపారు. స్పందన కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించిన సందర్బంగా ఆమె మాట్లాడుతు బుచ్చి గ్రంధాలయంలో జరిగిన పరిణామాలతో గ్రంధాలయాన్ని సంబంధిత శాఖ అధికారులు మూసి వేయడం జరిగిందని ఆమె చెప్పారు. అయితే బుచ్చి గ్రంధాలయానికి ఒక విశిష్టత ఉంది నిత్యం నిరుద్యోగులు, విద్యార్ధులు ఎంతో మంది గ్రంధాలయంకి వెళ్లి చదువుతుంటారు. గ్రంధాలయం మూసి వేసినందు వల్ల అందరు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయం జిల్లా గ్రంధాలయ సెక్రటరీ కుమార్‌రాజా దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన వెంటనే స్పందించారని రెండు రోజులలో గ్రంధాలయం ప్రారంభిచనున్నట్లు తెలిపారని ఆమె చెప్పారు. అనంతరం ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించి సంబంధిత అదికారులకు వాటిని సిపారస్ చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ రాచూరు సత్యం, అధికారులు పాల్గోన్నారు.

## 24న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష




**నెల్లూరు, ఆగస్టు22 ప్రభాతవార్త-విద్య** ఇంటరీ ్మడియట్ అడ్వాన్స్డ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణలో భాగంగా ఈనెల 24న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వా ల్యూస్(నైతిక మానవ విలువ లు)పరీక్షను ఉదయం 10గంటలనుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించ నున్నామని ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టి.వరప్ర సాద్‌రావు పేర్కొన్నారు. సోమవారం ఆయన ప్రభా తవార్తతో మా ట్లాడుతు 26న పర్యావరణవిద్య పరీక్షనను నిర్వహించను న్నా మన్నారు. విదా ్యర్థులు చదువుతున్న ఆయా కళాశాలల్లోనే ఈ పరీక్ష లు జరుగుతాయని పేర్కొన్నారు. నైతిక విలువలు పరీక్షకు 597 మంది విద్యార్థులు, పర్యావరణ విద్య పరీక్షకు 556మంది విద్యా ర్థులు ధరఖాస్తు చేసుకున్నారన్నారు. జిల్లాలోని జూనియర్ కళా శాలల ప్రిన్సిపాల్స్ ఈ తేదీలను విద్యార్థులకు తెలియజేసి వారు పరీక్షలకు సకాలంలో హాజరు అయ్యేలా చూడాని ఆయన ఆదేశించారు.

# నిర్ణీత గడువులోగా స్పందన అర్జీల పరిష్కారం

**ఆత్మకూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త** స్పందన కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని..ప్రతి మంగళవారం స్పందన అర్జీల పరిష్కారంపై వారు సమీక్ష జరుపుతున్నారని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు ఆర్‌డిఓ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ నేపధ్యంలో స్పందనకు వస్తున్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్న ఆయన వచ్చిన అర్జీలు తిరిగి రాకుండా చూడాలన్నారు. ఇక జిల్లాకు సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం పొందాల్సిన వివిధ




పథకాలకు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే ప్రభుత్వానికి పంపాలన్న కలెక్టర్ రీసర్వే, భూసేకరణ, నాడు-నేడు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకాలపై అధికారులు ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. అలాగే ఉపాధిహామీపథకానికి సంబంధించి లేబర్ బడ్జెట్ నిర్ణీత లక్ష్యం మేరకు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్న ఆయన కోవిడ్ మూడవడోస్ అందరికీ వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక ఈనెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాకు వస్తున్నారన్న చక్రధర్‌బాబు ఈ సందర్బంగా నెల్లూరు-సంగం బ్యారేజ్‌లను జాతికి అంకితం చేస్తారన్నారు. ఈ నేపధ్యంలో రెండు బ్యారేజ్‌ల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలన్న ఆయన రెండు బ్యారేజ్‌లకు సంబంధించి పెండింగ్‌లో వున్న చిన్న చిన్న పనులను సత్వరమే పూర్తిచేయాలన్నారు. కాగా ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఓ కరుణకుమారి, టీజీపీ స్పెషల్ కలెక్టర్ బాపిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సువర్ణమ్మ, డిఆర్‌డిఏ పీడీ కేవీసాంబశివారెడ్డి, డ్వామా పీడీ వెంకట్రావ్, డిఎస్‌ఓ వెంకటేశ్వర్లు, ట్రాన్స్‌కో ఎస్‌ఈ విజయకుమార్‌రెడ్డి, ఏపిఎంఐపీ పీడీ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఏడి సుబ్బారెడ్డి, తెలుగుగంగ ప్రాజెక్ట్ సీఈ హరినారాయణరెడ్డి, జలవనరులశాఖ ఎస్‌ఈ కృష్ణమోహన్, సోమశిల ప్రాజెక్ట్ ఎస్‌ఈ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గృహనిర్మాణాలు వేగవంతం చేయాలి



**బుచ్చి ఆగష్టు 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలో మంజూరైన గృహాల నిర్మాణం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.విఎన్ చక్రదర్‌బాబు ఆదికారులను ఆదేశించారు. సోమవారం సాయింత్రం బుచ్చిరెడ్డిపాలెం మండలం కట్టుబడిపాళెం గ్రామంలో జగనన్న లేవుట్‌ను జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రదర్‌బాబు సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపిడిఒ నరసింహరావును, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డికి సూచించారు. అనంతరం ఆయన గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి గృహ నిర్మాణం కోసం రుణాలు ఇచ్చే కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, వీలైనంత ఎక్కువమందికి రుణాలు మంజూరు చేసేలా కృషి చేయాలని చెప్పారు. సచివాలయ సంక్షేమ సహాయకులు జయదీప్‌కు సూచించారు. కూలీలందరిని ఈ పోర్టల్లో పేరు నమోదు అయ్యేలా చూడాలని చెప్పారు. కోవిడ్ మూడో డోస్ నూటికి నూరు శాతం వేయించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ నరసింహారావు, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, హౌసింగ్ ఏఇ గౌస్‌మొహుద్దీన్ సిబ్బంది తదితరులున్నారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో నిర్వహిస్తున్న స్పందన వేదికలో అందే ఫిర్యాదుల పరిష్కారంలో అధికారుల అలసత్వాన్ని సహించబోమని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత వెల్లడించారు. కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో ముందుగా డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం ద్వారా ఉదయం 9:30 నుంచి 10:30 గంటల వరకు ప్రజల సమస్యలను ఫోన్ ద్వారా తెలుసుకుని సంబంధిత అధికారులకు కమిషనర్ సూచనలు జారీ చేశారు. అనంతరం ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలను స్వీకరించి గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్పందన వేదిక అనంతరం అధికారులతో కమిషనర్ వివిధ అంశాలపై సమీక్షించారు. ప్రతి విభాగం ఉన్నతాధికారి తమకు సంబంధించిన ఫైళ్లు పెండింగులో లేకుండా జాగ్రత్తలు వహించాలని, సూచించిన గడవు లోపు సమస్యలు పరిష్కారం కావాలని కమిషనర్ స్పష్టం చేశారు. స్పెషల్ అధికారులంతా ప్రతి వారం క్రమం తప్పకుండా తమకు కేటాయించిన సచివాలయాలను సందర్శించి, కార్యదర్శుల పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. స్పందన వేదిక సమయంలో కార్యాలయానికి ఆలస్యంగా వచ్చిన సిబ్బందిపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందన వేదికలో డయల్ యువర్ కమిషనర్ ద్వారా కార్యాలయం వేదికగా 29 విజ్ఞప్తులను అందుకున్నామని, గడువు లోపు పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు. స్పందన వేదికలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే మా ధ్యేయం




**కొడవలూరు ఆగష్టు 22 ప్రభాతవార్త :** రైతులు ఏ మాత్రం ఇబ్బందులు పడకుండా ఉండాలని, రైతు సంక్షేమమే మా ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వ్యవసాయ మరియు విద్యుత్ శాఖలకు ప్రాధ్యానత ఇస్తూ ముందుకు వెళ్తున్నారు అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి వెల్లడిం చారు. కొడవలూరు మండలం, గండవరం విద్యుత్ సబ్ స్టేషన్ నందు సోమవారం కోవూరు నియోజక వర్గంలోని కొడవలూరు, కోవూరు, విడవలూరు, బుచ్చిరెడ్డిపాళెం మండలాల రైతులకు వై.ఎస్.ఆర్. వ్యవ సాయ ఉచిత విద్యుత్ పథకం ద్వారా కొత్త వ్యవసాయ సర్వీసు కనక్షన్లు మరియు ట్రాన్స ఫార్మర్స్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ముఖ్య అథితులుగా విచ్చేశారు. ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ వై.ఎస్.ఆర్. వ్యవసాయ ఉచిత విద్యుత్ పథకం ద్వారా జిల్లాలో 1లక్ష 90వేల మంది రైతులకు వ్యవసాయానికి పగటి పూట 9గంటల విద్యుత్ సరఫరా చేస్తూన్నారు అని పేర్కొన్నారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం 70కోట్ల రూపాయలతో 33/11కెవి. రెండు ఉపకేంద్రాలు మరియు 132/33కెవి. రెండు ఉపకేంద్రాలు తీసుకొనిరావడమైనది అని తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో ఇంత వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు ధరఖాస్తు చేసుకున్న రైతులు 48 మంది వారికి ఇస్తున్న ఉచిత ట్రాన్స ఫార్మర్లు 12, ఒక్కొక్క ట్రాన్స ఫార్మర్ విలువ రూ 2.5లక్షలు చొప్పున 12 ట్రాన్స ఫార్మర్లకు గాను రూ. 30లక్షలు ప్రభుత్వమే ఇస్తుందన్నారు. ఈ 12 ట్రాన్స ఫార్మర్లు విడవలూరు మండలంకు -5, కొడవలూరు మండలంకు -2, బుచ్చిరెడ్డిపాళెం మండలంకు - 3, కోవూరు మండలంకు -2 రానున్న 30 ఏళ్లలో ఉచిత విద్యుత్ అందించే అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశా రు. కోవూరు నియోజకవర్గంలో అన్ని మండలాల విద్యుత్ శాఖ అధికారులు మరియు సిబ్బంది వారి అత్య ద్భుతుంగా విధినిర్వహణ నిర్వహిస్తున్నారు అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, డిఎబి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, డిఎల్‌డిఎ చైర్మన్ విజయ్‌కుమార్, వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరశ్రీనివాసులురెడ్డి, బుచ్చిరెడ్డిపాళెం వైస్ చైర్‌పర్స న్ లలిత, ఎపిడీఓ సుబ్రహ్మణ్యం, తహశీల్ధార్ రమాదేవి, కోవూరు సిఐ రామక్రిష్ణరెడ్డి, కొడవలూరు ఎస్సై సుబ్బారావు, కోవూరు విద్యుత్ శాఖ ఇఇ విజయ్‌కుమార్, డిప్యూటి ఇఇలు వెంకటేశ్వర్లు, సతీష్‌కుమార్, శీనయ్య, ఎఇలు రాములు, హెచ్.శ్రీని వాసులు, రమణయ్య, జి. శ్రీనివాసులు సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధిని పారద్రోలుదాం



**చేజర్ల, ఆగస్ట్22, ప్రభాతవార్త:** కుష్టువ్యాధిని పారద్రోలేందుకు ఆరోగ్యసిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని లెప్రసీ ఆఫీసర్ డాక్టర్ రామారావ్ పేర్కొన్నారు. సోమవారం చిత్తలూరు ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో సిబ్బందికి కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పట్లో కుష్టువ్యాధితో ఎంతో మంది మృతిచెందేవారని , వారిని సమాజంలో తక్కువగా చూసేవారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కుష్టువ్యాధికి సరైన మందులు వచ్చి ఉన్నాయన్నారు. సరైన మందులు వాడడం వలన ఈ వ్యాధిని నయం చేయవచ్చున్నారు . జిల్లాలో చిత్తలూరు, జొన్నవాడ, జెజెపేట ప్రాధమిక ఆరోగ్యకేంద్రాల్లో ఈ పథకం కింద ఎంపికయ్యాయన్నారు. ముందుగా కుష్టవ్యాధి లక్షణాల గురించి సిబ్బందికి అవగాహన కల్పించారు. మంగళ, బుధవారాల్లో వైద్యఆరోగ్య సిబ్బంది ఇల్లిల్లు తిరిగి కుష్టువ్యాధి లక్షణాలున్నవారిని గుర్తిస్తే సంబంధిత వైద్యులు వారి వద్దకు వెళ్ళి వ్యాధిని నిర్ధారణ చేస్తారన్నారు. వ్యాధి నిర్ధారణ అయితేనే మందులు అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంజీవరెడ్డి, డాక్టర్ రామకృష్ణ, చిత్తలూరు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.చలపతి గౌడ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జవహర్ భారతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కావలి రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త** కావలి జవహర్ భారతి కళాశాలలో 1981-84 సంవత్సరంలో బిఎ(ఇఎఎస్) గ్రూప్ చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కళాశాల ప్రాంగణంలోజరిగింది. ఈ సమావేశంలో జవహర్ భారతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి.సుధా కర్‌రెడ్డి, ఇంగ్లీషు అధ్యాపకులు టి.సుబ్రమణ్యం, తెలుగు అధ్యాపకులు వి.చెంచయ్యలను దుశ్సాలువాలు, పూలమాలలతో పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కళాశాల క్రమశిక్షణకు మారుపేరు అని తెలిపారు. ఈ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయిలో వున్నారన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరికొకరు పాతజ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. ఇదే బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి విశ్రాంత జవహర్ భారతి కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఆర్.మాల్యాద్రిని దుశ్సాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గడ్డం కృష్ణారెడ్డి, జయరాజ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికపై వాతలుపెట్టిన గాయాలు వాస్తవమే



**బిట్రగుంట, ఆగస్టు22, ప్రభాతవార్త:** బోగోలు మండలం బృందావనం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారి బేబి శ్రీలక్ష్మిపై అంగన్‌వాడీ టీచర్ భవాని చాకుతో కాల్చి వాతలు పెట్టిన విషయం వాస్తవమేనని కావలి సి.డి.పి.ఒ పద్మజాకుమారి తెలిపారు. బోగోలు బృందావన కాలనీలో సోమవారం బేబి శ్రీలక్ష్మి ఇంటికి కావలి సి.డి.పి.ఒ వెళ్ళి పత్రికల్లో వచ్చిన వార్తలు, బాలిక తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదుపై ఆమె విచారణ జరిపారు. విచారణలో వాస్తవాలు వెల్లడయ్యాయని శాఖా పరమైన చర్యలుకోసం ఉన్నతాదికారులకు నివేదిక పంపుతామని ఆమె తెలిపారు. ఆమెవెంట సూపర్ వైజర్లు సుహాసిని, కోటీశ్వరిలు వున్నారు.

## విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి



**కోవూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యాహక్కు చట్టాన్ని ప్రైవేట్ పాఠశాలల్లో పారదర్శకంగా అమలు చేయాలని తహసీల్దార్ పద్మజ పేర్కొన్నారు. కోవూరులోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో సోమవారం సర్టిఫికేట్ల పరిశీలన కార్యక్రమం చేపట్టారు. విద్యాహక్కు చట్ట ప్రకారం 25 శాతం మేర పేద విద్యార్థులకు సీటు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కరస్పాండెంట్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రహీమ్ ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల సేవలను తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసు కోవాలని ఎంపీపీ టి.పార్వతి పేర్కొన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. కేంద్రంలో విద్యానభ్యసించే చిన్నారులకు బలవర్ధకమైన పోషకాహారంతో పాటు పాలు, గుడ్లు, మధ్యాహ్న భోజనం కూడా అందజేస్తున్నారన్నారు. అదేవిధంగా గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి పౌష్టికాహారం తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 3వ సచివాలయ కార్యదర్శి రమేష్, గ్రామ మహిళా పోలీస్, అంగన్‌వాడీ కార్యకర్త ప్రశాంతి ఉన్నారు.

## ఈ-క్రాప్ వేగవంతం కావాలి



**కోవూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త :** ప్రస్తుత సీజన్‌లో వ్యవసాయం సాగు చేస్తున్న రైతులకు సంబంధించి పండించిన పంటను ఈ క్రాప్ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఐదు మండలాలకు సంబంధించిన మండల వ్యవసాయాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ క్రాప్ ప్రక్రియ ఆలస్య ం అయితే రైతు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా వైఎస్సార్ యంత్ర సేవా పథకం కింద సబ్సిడీపై అందించే వ్యవసాయ పనిముట్లపై రైతు గ్రూపుల్లో అవగాహన పెంచాలన్నారు. ముఖ్యంగా డ్రోన్‌ల ద్వారా పురుగుమందుల పిచికారికి సంబంధించిన సాంకేతికతలపై రైతులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి వారీగా ప్రగతిపై సమీక్షించారు. ఈ సమీక్షలో మండల వ్యవసాయాధికారులు ఇందిరావతి, సురేంద్రరెడ్డి, లక్ష్మి, కృష్ణయ్య, తదితరులు ఉన్నారు .

## జీజీహెచ్ బ్లడ్ బ్యాంక్‌పై కలెక్టర్ దృష్టి సారించాలి

**నెల్లూరు ఆగస్టు 22, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని స్థానిక దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న బ్లడ్ బ్యాంక్‌పై కలెక్టర్ దృష్టి సారించి సకాలంలో రక్తం పేదలకు అందేలా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఒట్టూరు.సంపత్‌యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన జీజీహెచ్‌లో రక్తనిధిలో కొన్ని నెలలుగా రక్తనిల్వలకు అవసరమైన ఫ్రీజర్లు పనిచేయడం లేదని, దాంతో రక్తం అవసరమైన రోగులను బ్లడ్‌బ్యాంక్ సిబ్బంది రక్తం కోసం రెడ్‌క్రాస్‌కు పంపిస్తున్నారని పేర్కొన్నారు. ఉచితంగా అందించాల్సిన రక్తానికి రెడ్‌క్రాస్‌లో యూనిట్‌కు 400 రూపాయలు వసూలు చేస్తున్నారని, పేద ప్రజలకు అండగా నిలవాల్సిన రెడ్‌క్రాస్ కూడా వ్యాపారం చేస్తోందని ఆయన విమర్శించారు. రక్తదాన శిబిరాల ద్వారా సేకరించిన రక్తంలో 40 శాతం ప్రభుత్వ ఆసుపత్రులకు ఉచితంగా ఇవ్వాల్సి ఉందని, అయితే ఆ 40శాతం రక్తం ఏమౌతోందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రుల కోసం వెచ్చిస్తున్న కోట్లాది రూపాయల నిధులను కనీసం ఫ్రీజర్లు రిపేరు చేయించలేని పరిస్థితిలో జీజీహెచ్‌లో ఉన్న రక్తనిధి ఉందని, నెలల తరబడి ఫ్రీజర్లు పనిచేయకపోతే సంబంధిత అధికారులు ఉన్నారో లేదా తెలియని పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారన్నారు. ఇంజెక్షన్ల నిల్వకు కూడా ఫ్రీజర్లు లేకపోవడం సిగ్గుచేటన్నారు. రోగులే థర్మాకోల్ బాక్సులు కొనుగోలు చేసి తెచ్చుకుని అందులో ఐస్ వేసి ఇంజెక్షన్లు నిల్వ చేసుకోవాల్సిరావడం బాధాకరమని సపంత్ ఆవేదన వ్యక్తం చేశాడు. కనీసం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు అవసరమైన రక్తాన్ని రెడ్‌క్రాస్ ద్వారా అయినా ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చక్రధర్‌బాబుని ప్రకటనలో కోరారు. కలెక్టర్ వెంటనే స్పందించి ఒకసారి జీజీహెచ్‌లోని అన్ని విభాగాలని పర్యటిస్తే అక్కడి లోటుపాట్లు తెలుస్తాయని, నిరుపేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కలెక్టర్ కెవిఎన్.చక్రధర్‌బాబు గారూ తక్షణమే ఫ్రీజర్లు రిపేరు చేయించి సకాలంలో రోగులకు రక్తం అందించేలా తగు చర్యలు తీసుకోవాలని సంపత్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశాడు.

## పింఛన్ పథకం వలంటీర్లు నమోదు చేసుకోవాలి



**కోవూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని ఐదు సచివాలయాల్లో 165 మంది వలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారని, వారంతా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి శ్రమయోగి మాంధన్ పథకంలో తప్పక నమోదు కావాలని పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి శివకుమార్ పేర్కొన్నారు. కోవూరు పంచాయతీలో ఆన్‌లైన్‌లో జరుగుతున్న ఈ ప్రక్రియను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వలంటీర్ ముందుగా ఈ పథకాన్ని నమోదు చేసుకుని తర్వాత 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు ఉన్న వారిలో ఈ పథకంపై అవగాహన కల్పించి వారంతా నమోదు చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## నేడు మెగా ఆధార్ డ్రైవ్



**కోవూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని మూడు గ్రామ సచివాలయాల్లో ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ మంగళవారం ఈ మూడు గ్రామ సచివాలయాల్లో ఆధార్‌కు సంబంధించి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమానిన చేపట్టడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగిం చుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## వైభవంగా పల్లకి సేవ

కోవూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త : కోవూరు మండలం గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం ప్రత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ బి. సురేష్, ధర్మకర్త మండలి సభ్యులు ఏ. హనుమారెడ్డి, పి. మోహన్, సీహెచ్ సుధాకర్, భక్తులు ఉన్నారు.

## మండలంలో 7544 బూస్టర్ డోసులు పూర్తి



**కోవూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సోమవారం నాటికి బూస్టర్ డోసులకు సంబంధించి 7544 ఇ ప్పటివరకు వేయడం జరిగిందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు ఆరోగ్యకేంద్రం పరిధిలో సోమవారం జరుగు తున్న బూస్టర్ డోస్ ప్రక్రియను ఆయన ఆకస్మికంగా పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రధాన సచివాలయాల్లో ప్రతి సోమవారం , శుక్రవారం బూస్టర్ డోస్ వేయడ ం జరుగుతుందని, దీనిని ప్రజలు సిద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచేలా ఆరోగ్య సిబ్బంది, ఆవా కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

## వ్యాక్సినేషన్, స్కానింగు సెంటర్లు తనిఖీ

**నెల్లూరు ఆగస్టు 22, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని కోవిడ్ ప్రికాషనరీ డోస్, స్పెషల్ డ్రైవ్‌ని



పురస్కరించుకుని వ్యాక్సినేషన్ సెంటర్లు, పలు స్కానింగు సెంటర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య, ఎన్‌సిడి నోడల్ అధికారి డాక్టర్ వెంకటరమణలు తనిఖీలు నిర్వహించారు. సోమవారం నగరంలోని రామ్మూర్తినగర్, యుకోనగర్, కోటమిట్ట, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. రికార్డులను పరిశీలించి, ప్రికాషనరీ డోస్, వ్యాక్సినేషన్ కార్యక్రమాలను ఏ తరహాలో నిర్వహిస్తున్నారో ఆరోగ్య కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిసిపిఎన్‌డిటి చట్టం అమలు తీరు పరిశీలించే క్రమంలో భాగంగా నగరంలోని పొగతోటలో ఉన్న విజయ ఆసుపత్రి, లక్ష్మి స్కానింగు సెంటర్లను ఆకస్మాత్తుగా తనిఖీలు చేశారు. స్కానింగు సెంటర్లలోని రికార్డులను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ ప్రతి నెల 5 తారీఖు లోగా స్కానింగు సెంటర్ల యాజమాన్యం ఫామ్-ఎఫ్‌ను జిల్లా కార్యాలయంలో తప్పనిసరిగా అందచేయాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్ధారించే ప్రాంతంలో ఐఈసి డిస్‌ప్లే చేయాలని సూచించారు. డెమో శ్రీనివాసరావు, డిప్యూటి డెమో శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రైతులు ఈ-పంట నమోదు తప్పనిసరి చేసుకోవాలి



**సైదాపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** మండలంలోని రైతులు తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి హైమావతి తెలిపారు. మండల పరిధిలోని రామసాగరం గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో గ్రామ సర్పంచు ముత్తుకూరు వెంకటరత్నమ్మ ఆధ్వర్యంలో రైతులతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఈ-పంట నమోదు చేసుకోవడం వలన క్రాప్ ఇన్సూరెన్స్, అకాల వర్షానికి పంట నష్టం వచ్చినప్పుడు నష్ట పరిహారం, వైఎస్ఆర్ రైతు భరోసా, పిఎం కిసాన్ వంటి పథకాల ద్వారా లబ్ధి పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కనుపూరు పార్థసారథి, కురుగొండ్ల వెంకటేశ్వర్లు, వ్యవసాయ సహాయకులు సుబ్బారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వద్ద ఆజాద్ ప్రతినిధుల ధర్నా

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 22 ప్రభాతవార్త** జిల్లావ్యాప్తంగా పెండింగ్‌లో వున్న షాదీమంజిళ్ళ పనులు..మైనారిటీ గురుకుల పాఠశాల..గోషాఆసుపత్రులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఆజాద్ నెల్లూరుజిల్లా కమిటీ ప్రతినిధులు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని చాలా షాదీమంజిళ్ల అభివృద్ధికి నోచుకోక శిధిలావస్థకు చేరుకున్నాయన్నారు. ముస్లీమ్‌లకు చెందిన స్మశానాలదీ అదే పరిస్థితని పేర్కొన్న వారు రాష్ట్రంలో మూడేళ్ళుగా మైనారిటీలకు సంబంధించి ఎటువంటి సంక్షేమ పథకాలు అమలుకావడం లేదన్నారు. సబ్సిడీ లోన్లు..దుల్హన్‌పథకం..విదేశీవిద్య అటకెక్కాయన్నారు. ఇక నెల్లూరురూరల్ పరిధిలోని అక్కచెరువుపాడులో నిర్మిస్తున్న మైనారిటీ గురుకుల పాఠశాల నిర్మాణం ఏడేళ్లుగా నత్తనడకన సాగుతోందని...48వ డివిజన్‌లోని గోషా ఆసుపత్రి,,43వ డివిజన్‌లోని మటన్‌మార్కెట్ నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి ఆయా నిర్మాణాలు పూర్తిచేయడంతోపాటు మైనారిటీ సంక్షేమ పథకాలు పునరుద్దరించాలన్నారు. ఈ మేరకు నినాదాలు చేసిన ఆజాద్ ప్రతినిధులు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్పందనలో అధికారులకు అందజేశారు.

## 25న అంగన్‌వాడీ సహాయకులకు ఇంటర్వ్యూలు

**ముత్తుకూరు, ఆగస్టు22, ప్రభాతవార్త:** ఈనెల25న ముత్తుకూరు మండలంలోని దేవరదిబ్బ, బ్రహ్మదేవం, కుమ్మరమిట్ట, మామిడిపుడి, కృష్ణపట్నం గ్రామాలలో ఖాళీగావున్న అంగన్‌వాడీ సహాయ కుల పోస్టులకు ధరఖాస్తు చేసుకున్న వారికి నెల్లూరులోని ఆర్.డి.ఒ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు సూపర్‌వైజర్ లలితాంబ అన్నారు. హాజరయ్యే వారు ఒరిజినల్ కాపీలు ఒక సెట్ జెరాక్సు, కాల్ లెటర్‌తో ఉదయం 9గంటలకు హాజరు కావాలని ఆమె కోరారు.

## నాడు - నేడు పథకంతో పాఠశాలలకు మహర్దశ



**సైదాపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాడు - నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ వచ్చిందని ఎంపిపి పలుగోటి పెంచలమ్మ తెలిపారు. మండలంలోని కలిచేడు గ్రామ పంచాయతీలోని ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు నాడు - నేడు ద్వారా పనులు చేపట్టేందుకు గ్రామ సర్పంచు ఎస్.సురేష్‌బాబు ఆధ్వర్యంలో సోమవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపిపి పలుగోటి పెంచలమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ఎన్నడూ లేని విధంగా నాడు - నేడు పథకం ద్వారా అందంగా తీర్చిదిద్దుతుందన్నారు. కలిచేడులో ఉన్న పాఠశాల పనులకు ప్రభుత్వం రూ. 11,99,450 మంజూరు చేశారని సర్పంచు సురేష్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జిలానీ బేగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు



**సైదాపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌లు, మహిళా పోలీసులతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత దగ్గరగా చేరువవాలనే ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని, సచివాలయంలో విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని తెలిపారు. మహిళా పోలీసులు సచివాలయ పరిధిలోని పాఠశాలలను వారానికి మూడు సార్లు పరిశీలిం చాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. డిజిటల్ అసిస్టెంట్‌లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## జాబ్‌కార్డులు కలిగి ఉన్న కూలీలకు పని కల్పించాలి



**సైదాపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డులు కలిగి ఉన్న కూలీలకు తప్పనిసరిగా అవగాహన తెలిపి పని కల్పించాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. స్థానిక సమైక్య కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పథకంలో జాబ్‌కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికి సిబ్బంది పని కల్పించాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మండలంలో ప్రోగ్రస్ వెనుకబడి, కేటాయించిన టార్గెట్‌లు పూర్తి చేయని 13 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌లకు మెమో ఇవ్వడం జరిగిందన్నారు. రోజుకు సుమారు 2500 మంది కూలీలకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మురళీ, ఈసీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు నిర్దేశిత గడవులో పరిష్కారం



**సైదాపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభు త్వం ఉన్నత ఆశయాలతో రూపొందించిన స్పందన వేదిక ద్వారా ప్రజా సమస్యలకు నిర్దేశిత గడవు లో పరిష్కారం అందజేయడం జరుగుతుందని తహ సీల్దారు పి.కృష్ణ తెలిపారు. సోమవారం తహసీ ల్దా రు కార్యాలయంలో తహసీల్దారు పి.కృష్ణ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల నుంచి వివిధ సమస్యలపై ఆయనకు అర్జీలను సమర్పించారు. తహసీల్దారు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల నుంచి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించడం జరిగిందని, వెంటనే వారి సమస్యలను పరిష్క రించేందకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు.

## అక్రమ లేఔట్‌పై చర్య తీసుకోవాలంటూ ధర్నా




**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 22 ప్రభాతవార్త** నెల్లూరురూరల్ పరధిలోని అల్లీపురం సర్వేనెంబర్ 8-4లో శ్రీలక్ష్మి భగవాన్ వెంకయ్యస్వామి స్మార్ట్ సిటీ పేరుతో ఏర్పాటుచేసిన అక్రమ లేఔట్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలుగుయువత ప్రతినిధులు స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డీవీకృష్ణయాదవ్ నేతృత్వంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయాదవ్ మాట్లాడుతూ రూ.కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వస్థలాన్ని ఆక్రమించుకొని ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటుచేసిన లేఔట్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వ్యవహారంలో భాగస్వాములైన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలన్న ఆయన లేఔట్ నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఈ మేరకు నినాదాలు చేసిన తెలుగుయువత ప్రతినిధులు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్పందనలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌కు అందజేశారు.

## నన్ను ఆదరించిన కడనూతల్ని ఎన్నటికీ మరవలేను



**బిట్రగుంట, ఆగస్టు 22 ప్రభాతవార్త** నన్ను ఆదరించి అభిమానించిన కడనూతల గ్రామాన్ని ఎన్నటికీ మరవలేనని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బోగోలు మండలం కడనూతల గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడనూతలలో ప్రతి ఇంటిని సందర్శించి వారికి అందుతున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసు కున్నారు. కడనూతల గ్రామంలో తనకు పూర్తి అనుబంధం వుందని ఇక్కడ విద్యాసంస్థ ఏర్పాటుతో తన రాజకీయ ప్రస్థానం మొదలైందని ఆయన గుర్తు చేసుకున్నారు. కడనూతల గ్రామంలోని ప్రతి వీధిని పరిశీ లించి రోడ్లను రానున్న ఏడాదిలోగా పూర్తి చేస్తానన్నారు. డ్రైనేజిల అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఆయనతో పాటు వున్న అధికారుల్ని ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రశ్నల వర్షం కురిపించారు. కావలి నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని పది వేల గడపను సందర్శించిన సందర్భంగా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కడనూతల పొలిమేర్లలో బాణాసంచా, తప్పట్ల మోతతో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఆయన వెంట ఎయంసి చైర్మన్ మన్నె మాల సుకుమార్‌రెడ్డి, మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, వైసిపి నేతలు టి.పెంచలయ్య, పర్రి అంకులయ్య, మేకల శ్రీని వాసులు, గండూరు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## శవ రాజకీయాలు చేస్తే ప్రజలు గట్టి బుద్ధిచెబుతారు



**బిట్రగుంట, ఆగస్టు 22 ప్రభాతవార్త** ఏదో కారణంగా అప్పుల పాలై మనస్థాపంతో మృతి చెందిన ముసునూరుకు చెందిన కరుణాకర్ ఆత్మహత్యను అడ్డుపెట్టుకొని టిడిపి నేతలు శవ రాజకీయాలు చేయడంపై కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. బోగోలు మండలం కడనూతలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముసునూరుకు చెందిన కరుణాకర్ బిట్రగుంటకు చెందిన ఒక వడ్డీ వ్యాపారి వద్ద ఇల్లు తాకట్టు పెట్టి అప్పులు తీసుకొని తీర్చలేక మనస్థాపంతో ఆత్మహత్య చేసుకుంటే ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పాల్సిన టిడిపి నేతలు దానిని గొరింతను కొండంతగా చూపించి శవ రాజకీయాలు చేస్తుందని దుయ్యబట్టారు. ఆ వడ్డీ వ్యాపారి కూడా టిడిపికి సానుభూతి పరుడేనని తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా తాము చేపట్టే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి వచ్చే స్పందన చూసి రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపి దోషులు ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే జిల్లా ఎస్పీని కోరినట్లు ఆయన తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని వ్యక్తిగతంగా కూడా ఆర్థిక సాయం అందించేందుకు ముందుంటామన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణాలో టిడిపి కనుమరుగైనట్లే ఆంధ్రప్రదేశ్‌లో కూడా టిడిపి అడ్రస్సు గల్లంతు అవుతుందన్నారు. ఇందుకు నిదర్శనం టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును కాదని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జూనియర్ ఎన్టీఆర్‌తో రాజకీయ విశ్లేషణ చేశారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎయంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డితో పాటు వైసిపి నేతలు పాల్గొన్నారు.

## బారాషాహీద్ దర్గా అభివృద్ధికి నిరంతర కృషి



**నెల్లూరురూరల్, ఆగస్టు22 ప్రభాతవార్త** బారాషాహీద్ దర్గా అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. రూరల్ పరిధిలోని పొదలకూరు రోడ్డులో రూ.కోటి అంచనాల బారాషాహీద్ దర్గా ముఖద్వార పనులకు మేయర్ పొట్లూరు స్రవంతి, నుడా చైర్మెన్ ముక్కాల ద్వారకానాథ్‌తో కలసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈస ందర్భంగా మాట్లాడుతూ, దర్గా అభివృద్ధికి గతం లో ఎంతో మంది కృషి చేశారని ధన్యవాదాలు తెలిపారు. దర్గాను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. దర్గా బయటే రాజకీయాలన్నారు. ప్రార్థనామందిరాల్లో కేవలం ఆధ్యాత్మిక భావన ఉండాలన్నారు. దర్గా అభి వృద్ధి పనుల విషయంలో మాజీమంత్రి పొంగూరు నారాయణ, టిడిపి రూరల్ ఇన్‌చార్జ్ అజీజ్ తదితర వివి ద పార్టీల నాయకుల సలహాలను తీసుకుంటామన్నారు. దర్గా ఆర్చిలకు నిధులు కేటాయించేందుకు కృషి చేసి న జిల్లా కలెక్టర్ చక్రధరబాబు, నుడాచైర్మెన్ ద్వారాకానాథ, ఆనాటి వైస్‌చైర్మెన్ రమేష్‌కు ధన్యవాదాలు తెలి పారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రసన్న



**ఇందుకూరుపేట ఆగస్టు 22 ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం జగదేవిపేట గ్రామంలోని కమ్యునిటి హాల్ నందు తిక్కవరపు రామచంద్రారెడ్డి జ్ఞాపకార్ధం తిక్కవరపు శ్రీదర్‌రెడ్డి దీప్తి ,శంకర్‌నేత్రాలయ చెన్నై సంయుక్తంగా నిర్వహిస్తున్న కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఈ వైద్యశిబిరంలో పాల్గొని ఈ కంటి వైద్యశిబిరాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజలు అద్భుతమైన ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శంకర నేత్రాలయ డాక్టర్లను కంటి వైద్యపరీక్షల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కంటి వైద్య పరీక్ష నిర్వాహకులు తిక్కవరపు శ్రీదర్‌రెడ్డిని అభినందించారు. ఈకార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ దొడ్డం రెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, ఎంపిడిఒ రఫీఖాన్, తిక్కవరపు కార్తీక్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మృతదేహం వెలికితీత



వింజమూరు, ఆగస్ట్22, ప్రభాతవార్త: వింజమూరు పంచాయతీపరిధిలోని లెక్కల వారిపాళెం గ్రామ శివార్లలోని నేలబావిలో పడిఉన్న మృతదేహాన్ని సోమవారం వెలికితీశారు. వింజమూరు ఎస్‌ఐ జంపాని కుమార్ తెలిపిన వివరాల మేరకు మృతుడు కలిగిరికి చెందిన పొన్నం వినోద్ కుమార్ (30)గా గుర్తించారు . వినోద్ మేనమామ లెక్కవారిపాళెంలో నివాసం ఉండడంతో తరచూ మామవద్దకు వచ్చే వాడని ఆదివారం కూడా తన తండ్రి యానాదయ్య కు చెప్పి వినోద్ లెక్కలవారిపాళెంకు వచ్చాడని మార్గ మధ్యంలో బావిలో పడి మృతిచెందాడని అది ప్రమాదవశాత్తా, లేక ఆత్మహత్య అనితెలియరాలేదన్నారు. మృతదేహాన్ని అగ్నిమాపక లీడ్ ఫైర్‌మెన్ పి.జయరామయ్య, రమేష్‌లు వారి సిబ్బందితో కలిసి వెలికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కు ఉదయగిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యా ప్తు జరుపుతు న్నారు. మృతదేహం వద్ద కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## వైభవంగా పోలేరమ్మ తల్లి ఆలయ ప్రవేశ మహోత్సవం



జలదంకి, ఆగస్టు22, ప్రభాతవార్త: జలదంకి పంచాయతీ పరిధిలోని కమ్మపాళెంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో పోలేరమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టా మహోత్స వాలలో భాగంగా ప్రధాన ఘట్టమైన చివరిరోజు వేద మంత్రోశ్చరణల నడుమ విగ్రహ ప్రతిష్ట అత్యంత వేదోక్తంగా జరిగింది. భక్తుల జయ, జయ ధ్వానాల మధ్య శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి భక్తి, శ్రద్దల నడుమఈతంతును పండితులు రక్తి కట్టించారు. ఈవేడుకను కళ్లారా చూచి తరించిన భక్త జనం చల్లంగ చూడు తల్లీ అని మొక్కుకున్నారు. కాయా కర్పూరం సమర్పించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. అనందరం శీతాలాంబ, పోతురాజు శిఖర, గమిడి రాళ్ళ ప్రతిష్టలు అంతే భక్తిభావంతో నిర్వహించారు, ఈమహత్తర కార్యక్రమాన్ని తిలకించి తరించేందుకు ప్రత్యేకించి పల్లెటూళ్ళలో ఊరి ఆడపడుచులను ఆహ్వానించి పసుపు కుంకుమలు అందించిన వైనం సాంప్రదాయాన్ని ఇనుమడింపజేసింది. అంతేకాకుండా మండలంలోని చూట్టు ప్రక్కల భక్తులను కూడా పిలిపించడంతో ఆప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ప్రత్యేకించి అమ్మవారి గనాసారుల పూనక చిందులు వంటివి ప్రత్యేకంగా నిలిచియి. మేళ తాళాలు, డప్పు వాయిద్యాలు, బాణా సంచాపేలుళ్ళ మధ్య ఈక్రతువును చూసేందుకు వచ్చిన వారు తన్మయత్నం చెందారు, ఉదయగిరి మాజీ శాసనసభ్యుడు బొల్లనేని వెంకటరామారావు విచ్చేసి ప్రత్యేక పూజలు జరిపి తన భక్తి బావాన్ని చాటుకున్నారు. ఆయనకు అర్చకులు సాంప్రదాయ బద్దంగా తీర్ద ప్రసాదాలు అందజేశారు. అంతేకాకుండా టి.డి.పి నేతలు పులిగుంట మదురెడ్డి, వంటేరు జయచంద్రారెడ్డి, మందపల్లి మాల్యాద్రి, మాదిరెడ్డి సుబ్బారెడ్డి తదితరులతో పాటు జలదంకి వై.సి.పి నేతలు పాలవల్లి. మాలకొండారెడ్డి తిప్పారెడ్డి ఇందిరమ్మ, ఇస్కా. మదన్‌మోహన్‌రెడ్డి గుర్రం. జగ్గయ్య తదితరులు ఈ ఉత్స వంలో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణ దాత, కార్యనిర్వాహకుడు గొట్టిపాటి. కొండపనాయుడు కార్యక్రమ ఆద్యాంతం ఎక్కడా ఎలాంటి వెలితిలేకుండా తగు చర్యలు తీసుకొని అందరి మన్ననలను పొందడం విశేషం.

## కరుణాకర్ కుటుంబాన్ని ఆదుకోవాలంటూ ధర్నా



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 22 ప్రభాతవార్త** కావలి మండలం ముసునూరులో వైసీపీ నేతల దాష్టికానికి బలైన దుగ్గిరాల కరుణాకర్ కుటుంబాన్ని ఆదుకోవాలని..ఆయన మరణంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘర్షణ సమితి ప్రతినిధులు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాకు సారథ్యం వహించిన దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్, మల్లి ఈ సందర్భంగా మాట్లాడుతూ దాదాపు రూ. 15 లక్షల రూపాయల చేపపిల్లలను చెరువులో వదిలిన కరుణాకర్ వైసీపీ నేతల అడ్డుకోవడంతో చేపలు పట్టుకోలేక ఆర్ధికంగా చితికిపోయి ఆత్మహత్యకు పాల్పడడం జరిగిందన్నారు. కావలి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఇందుకు సంబంధించి నమోదైన కేసును సమగ్రంగా విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని..కరుణాకర్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ మేరకు నినాదాలు చేసిన దళిత సంఘర్షణ సమితి ప్రతినిధులు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్పందనలో అధికారులకు అందజేశారు.

## కృష్ణచైతన్యలో ఘనంగా ప్రారంభమైన ఆడిటోరియం



**నెల్లూరు, ఆగస్టు22 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక కృష్ణచైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్‌టెక్నాలజీ కళాశాలలో నూతనంగా నిర్మించిన ఆడిటోరియంను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంబోత్స వ కార్యక్రమంలో విక్రమసింహపురి యూనివర్శిటీ వైస్ ఛాన్సిలర్ ఆచార్య పిఎం.సుందరవల్లి ముఖ్యఅతిదిగా పాల్గొని ప్రారంభించారు. కృష్ణచైతన్య విద్యాసంస్థల్లో విద్యార్ధులకు అనీ న రకాల సౌకర్యాలను కల్పించటం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం పిజీ విద్యార్ధులకు ఆడిటోరియంను నిర్మించటం ఖర్చుతో కూడుకున్న విషయం అయినా సంస్థ నిర్వాహకులు ఏర్పాటుచేయటం గర్వకారణమన్నారు. అన్నీ సౌకర్యాలు ఉన్న కళాశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్ధులు అన్నీ రంగాల్లో రాణిస్తారన్నారు. అలాగే ప్రతి విద్యార్ధికి నిర్దిష్టమైన గోల్ ఉండాలని, దానిని సాధించేందుకు నిరంతం కష్టపడాలన్నారు. ప్రస్తుతం ఐటి రంగంలో ఉపాది అవకాశాలు అధికంగా ఉన్నాయని, విద్యార్ధులకు కష్టపడి ఆధిశగా విజయంసాధించాలని కోరారు. కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్స్ ఆర్‌వి.కృష్ణారెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డిలు మాట్లాడుతు విక్రమసింహపురి యూనివర్శిటీకి ప్రప్రదమంగా మహిళా వైస్ చాన్సిలర్‌గా సుందరవల్లి రావటం సంతోషదాయకమన్నారు. తమ విద్యార్ధులు అన్నీ రంగాల్లో రాణించాలనే అన్నీ ఏర్పాట్లు చేస్తున్నామని ఇందులోభాగంగా నేడు అత్యాధునిక టెక్నాలజీని వినియోగించి ఆడిటోరియం, సమావేశ మందిరంను ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. ప్రతి విద్యార్ధి ఉద్యోగిగా మారాలన్నదే తమ ద్యేయమన్నారు. ఇందుకోసం మరింత టెక్నాలజీని ప్రవేశపెట్టనున్నామన్నారు. అనం తరం ముఖ్యఅతిధి కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్స్‌లర్‌ను విద్యా సంస్థల అధినేతలు గజమాలలతో, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యు.మల్లికార్జునయ్య, టి.జ్యోతి, పి.సుబ్బారావు, హెచ్‌ఓడి ఎం.ప్రసాద్, ఎ.ఫణికుమార్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి బ్యాటరీ ట్రైసైకిల్ అందజేత



**కోవూరు ఆగస్టు 22 ప్రభాతవార్త** గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇచ్చిన హామీ మేరకు విడవలూరు మండలం దామేగుంటకు చెందిన వేటగిరి జనార్ధన్ అనే దివ్యాంగుడికి కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి రూ. 44 వేల రూపాయలు విలువచేసే బ్యాటరీ ట్రై సైకిల్‌ను సోమవారం అందజేశారు. నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ తరపున ఎమ్మెల్యే ఈ వాహనాన్ని అందజేయడం గమనార్హం. కాగా ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతి, వవ్వేరు కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ సూరా శ్రీనివాసులరెడ్డి, చిమటా శేషగిరి, కొట్టే మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## దోషులను కాపాడుతున్న కావలి ఎమ్మెల్యే




**కావలి, ఆగస్టు 22 ప్రభాతవార్త** కావలి ముసునూరుకు చెందిన దుగ్గిరాల కరుణాకర్ మృతికి కారకులైన వైసిపి నేతలు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలు అరెస్ట్ కాకుండా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కాపాడుతున్నారని సిపియం నేతలు తెలిపారు. దోషుల్ని వెంటనే అరెస్ట్ చేయాలంటూ సిపియం పార్టీ ఆధ్వర్యంలో కావలి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటీ సభ్యులు పసుపులేటి పెంచలయ్య, ఎస్.కె.రెహనా బేగంలు మాట్లాడారు. దుగ్గిరాల కరుణాకర్ చేపల చెరువులు తీసుకొని చేపలు పెంచుకొని ప్రతి సంవత్సరం అమ్ముకునే వాడన్నారు. మూడు సంవత్సరాల క్రితం మందాటి చెరువు, ముసునూరు బైపాస్ దగ్గర చెరువులు తీసుకొని చేపలు పెంచుతున్నాడన్నారు. ఈ చేపలపై వైసిపి నేతలు జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిల కళ్లు పడ్డాయన్నారు. చేపలు అమ్మనీయకుండా కరుణాకర్‌ను వేధింపులకు గురిచేశారన్నారు. ప్రతి సంవత్సరం అడ్డుపడుతూ వచ్చారన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యేకు, మన్నెమాల సుకుమార్‌రెడ్డిలకు మృతుడు పలుసార్లు న్యాయం చేయాలంటూ వేడుకోవడం జరిగిందన్నారు. అయినా వారు న్యాయం చేయలేదన్నారు. దీంతో కరుణాకర్ ఆత్మహత్య చేసుకొని సూసైడ్ నోట్ రాశాడన్నారు. దోషుల్ని ఎమ్మెల్యే కాపాడుతున్నారన్నారు. ఆయనకు పోలీసులు కొమ్ము కాస్తున్నారన్నారు. వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి 50 లక్షలు వెంటనే ప్రభుత్వం ఇవ్వాలన్నారు. మృతుడి భార్యకు ఉద్యోగంతో పాటు ఇద్దరు ఆడపిల్లలను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కరుణాకర్ కు టుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, పెంచల నరసింహం, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు అజయ్‌కుమార్, రాకేష్, డివైఎఫ్‌ఐ నాయకులు కె.చెన్నయ్య, కోటేశ్వరరావు, శ్రీనివాసులు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వద్ద వ్యవసాయరంగ పరిరక్షణ జాతా



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 22 ప్రభాతవార్త** వ్యవసాయరంగ పరిరక్షణ కోసం ఏపి రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఏపి కౌలురైతు సంఘం ప్రతినిధులు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న ఆయా సంఘాల ప్రతినిధులయిన మంగల పుల్లయ్య, పులిగండ్ల శ్రీరాములు, మూలే వెంగయ్య తదితరులు ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయరంగ పరిరక్షణకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. ఇందులో భాగంగా కేంద్రప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధర చట్టం అమలులోకి తీసుకురావాలని..రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించకూడదని...ప్రభుత్వానికి ధాన్యం తోలిన రైతులకు చెల్లించాల్సి న బకాయిలు తక్షణమే చెల్లించాలని...ఉపాధిహామీపధకం చట్టాన్ని సమర్ధవంతంగా అమలుచేయాలన్నారు. ఈ మేరకు నినాదాలు చేసిన వారు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్పందనలో అధికారులకు అందజేశారు.

## దామరమడుగు సచివాలయాన్ని పరిశీలించిన ఎంపిడిఒ



బుచ్చి ఆగష్టు 22 ప్రభాతవార్త మండలంలోని దామరమడుగు సచివాలయాన్ని ఎంపిడిఒ నరసింహారావు పరిశీలించారు ఈ కార్యక్రమంలో భాగంగా మధ్యహ్న బోజన నిర్వహణ కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సె క్రటరీ రాంమోహన్‌కి ఆయన పలు సూచనలు ఇచ్చారు. ఒటిఎస్ పూర్తి స్థాయిలో చేయాలని సూచించారు. సచివాలయంలో ఎప్పటికప్పుడు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించాలని సూచించారు. వాలింటర్లు ప్రజలకు పూర్తి స్థాయిలో సంక్షేమపథకాల గురించి తెలియజేయాలని అన్నారు. ఆయన వెంట సెక్రటరీ రాంమోహన్, సచివాలయ సిబ్బంది, వాలింటర్లు పాల్గోన్నారు.

## కరుణాకర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నేత



**కావలి, ఆగస్టు 22 ప్రభాతవార్త** ముసునూరులోని మృతుడు దుగ్గిరాల కరుణాకర్ కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ నేతలు సోమవారం పరామర్శించారు. కుటుంబాన్ని ఓదార్చారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, కావలి పట్టణ అధ్యక్షులు చేవూరు కిరణ్‌కుమార్ మాదిగ, రూరల్ అధ్యక్షులు అక్కిలిగుంట రత్నం మాదిగ, మహిళా నేత చింతగుంట సుశీల, శ్రీరామ్, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొని మాట్లాడారు. మాల సామాజిక వర్గానికి, మాదిగలకు వర్గీకరణ విషయం తప్ప మిగిలిన వాటిలో ఎటువంటి పొరపొచ్చాలు లేవన్నారు. మా సోదరులైన మాలలకు ఎటువంటి అన్యాయం జరిగినా మాదిగలు ముందుండి పోరాడతారన్నారు. కరుణాకర్ మృతికి కారకులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

## ప్రజా వైద్యులు లక్ష్మీనరసారెడ్డి 96వ జన్మదిన వేడుకలు



**కావలి, ఆగస్టు 22 ప్రభాతవార్త** కావలి పట్టణ ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ చిల్లకూరు లక్ష్మీనరసారెడ్డి 96వ జన్మదిన వేడుకల్ని కావలిలోని ఆయన నివాసంలో రెడ్‌క్రాస్, రోటరీ క్లబ్, ఐయంఎ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేక్‌ను డాక్టర్ లక్ష్మీనరసారెడ్డి కట్ చేశారు. ఆయనను ఘనంగా దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల బాధ్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ సా మాన్య రైతు కుటుంబంలో జన్మించిన లక్ష్మీనరసారెడ్డి పట్టుదలతో మెడిసన్ చదివారన్నారు. జిల్లా వైద్యాధికారిగా పనిచేశారన్నారు. పదవీ విరమణ అనంతరం కావలిలో నామమాత్రపు ఫీజుతో నేటికీ పేద ప్రజలకు వైద్యం అందిస్తున్నారన్నారు. టెన్నీస్ క్రీడకు కావలిలో పెద్దపీట వేసి జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహించారన్నారు. కావలిలో రెడ్‌క్రాస్ రక్తకేంద్రం, రోటరీ క్లబ్‌ల్ని స్థాపించారన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌గా అండగా నిలిచారన్నారు. రెడ్‌క్రాస్ చైర్మన్ దాకారపు రవిప్రకాష్, ఒరుగంటి వెంకటేశ్వర్లు, హరినారపరెడ్డి, రెడ్‌క్రాస్, రోటరీ క్లబ్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## పేద మహిళలకు చీరలు పంపిణి



**బుచ్చి ఆగస్టు 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని రామచంద్రా పురంలో కొంతమంది ఎస్‌టి మహిళలకు బిజె వైఎం మున్సిపాల్టీ అద్యక్షులు గోలి సురేంద్ర చీరలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆవుల కాశీరెడ్డి, ఈగ శ్రీనివాసులు, తదితరులున్నారు.